# FORUM FOR GOOD GOVERNANCE

**REGISTRATION NO. 653/2009**

President :
**M. Padmanabha Reddy** I.F.S.(R)

Vice President :
**S. Gopal Reddy** I.P.S.(R)

Secretary :
**Soma Srinivas Reddy** B.E
Founder: M/s. SSREC

Joint Secretary :
**P. Bhaskar Reddy**
Managing Partner
PBR Select / Social Activist

Treasurer :
**N. Sridevi**
Advocate

Executive Committee :

**P.K. Jha** I.F.S.(R)

**T. Vivek**
Former Member, TGPSC

**Capt. M. Suresh Reddy** B.E
(Retd. IAF)

**V. Arvind Reddy**
All India Sarva Seva Sangh
President

**M. Venkata Rao** C.T.O.(R)

**C. Vishnuvardhan Reddy**
Organic Farmer / Builder

**M. Nikhil Reddy** M.B.A.(F)
Industrialist

L. No. FGG/CM /REP/ 133/2024

Hyderabad
28th September, 2024

To
The Hon'ble Chief Minister
Government of Telangana
Hyderabad

Respected Sir,

**Sub:** - Right to Information Act- Request for appointment of State in Information Commissioners- Reg

**-: $ : -**

Section 15(1) of RTI Act prescribes that every state government shall constitute a body known as State Information Commission (Commission) to perform the functions assigned to it under RTI Act.

As per sec. 15 (5) of R.T.I. Act the State Chief Information Commissioner (C.I.C) and Information Commissioners (I.C.s) shall be persons of eminence in Public life with wide knowledge and experience in Law, Science and Technology, Social Service, Management, Journalism, Mass Media or Administration and Governance.

In the state of Telangana Chief Information Commissioner demitted office on 24.08.2020. Further, Five Information Commissioners completed their term by 24.02.2023. At present commission is not functioning for the want of C.I.C and I.Cs.

Forum for Good Governance has filed Public Interest Litigation (PIL) in Telangana High Court (PIL No 18/2023) for appointment of C.I.C. and I.Cs. In response to our PIL Government filed counter on 05.07.2023 stating that government have already issued notification and the posts will be filled up soon. Since last more than a year the assurance of A.G before the Hon'ble High Court is yet to be materialised.

**Contd......2**

H. No. 6-1-69, Flat No.204, G.K.R. Mansion, Lakdikapool, Saifabad, Hyderabad – 500004, TS, India
Phone: **040-23230334**, E-mail: ffggapindia@gmail.com, Website: **www.fggindia.org**

Due to absence of C.I.C and I.C.s close to 15thousand appeals are pending in commission. Further due to non-functioning of commission in many places the Public Information Officers (PIO) are not giving any information to the people.

Forum for Good Governance requests the Hon'ble Chief Minister to kindly take steps to fill up the posts of Chief Information Commissioner (C.I.C) and Information Commissioners (I.C.s) with people of eminence in public life with wide knowledge and experience.

Yours Sincerely,

**M. Padmanabha Reddy**
President
Forum for Good Governance

సాక్షి

# సమాచార కమిషనర్లను నియమించండి

## సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాసిన సుపరిపాలన వేదిక

సాక్షి,హైదరాబాద్: రాష్ట్రంలో సమాచార కమిషనర్లు లేక 18నెలలకుపైగా అవుతుందని, తక్షణమే ప్రధాన సమాచార కమిషనర్, కమిషనర్లను త్వరగా నియమించాలని ప్రభుత్వాన్ని సుపరిపాలన వేదిక (ఎఫ్‌జీజీ) కోరింది. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి ఎఫ్‌జీజీ అధ్యక్షుడు పద్మనాభరెడ్డి లేఖ రాశారు. సమాచారహక్కు చట్టం సెక్షన్15(1) ప్రకారం సమాజంలో మంచి పేరున్న నిపుణులను, అనుభవజ్ఞులను కమిషనర్లుగా నియమించాలన్నారు. కమిషనర్లు లేకపోవడంతో 15వేలకుపైగా అప్పీళ్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం అడిగినా అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు.

29/09/2024 | Hyderabad (Hyderabad) |
Page : 2
Source : https://epaper.sakshi.com/

# 'సమాచార కమిషనర్లను నియమించండి

- సీఎం రేవంత్‌కు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**దిశ, తెలంగాణ బ్యూరో :** ఇన్ఫర్మేషన్ కమిషన్ లో ఏడాదిన్నరగా ఖాళీగా ఉన్న ప్రధాన కమిషనర్‌తో పాటు ఇతర కమిషనర్లను వెంటనే నియమించాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రధాన కార్యదర్శి పద్మనాభరెడ్డి కోరారు. శనివారం సీఎం





రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. గతేడాది ఫిబ్రవరిలో కమిషన్ గడువు తీరిపోయినా కొత్తదాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయలేదని గుర్తు చేశారు. ఇదే విషయమై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశామని, నియామకంపై జూలైలో ప్రభుత్వానికి స్పష్టమైన ఆదేశాలు వచ్చాయని పేర్కొన్నారు. ప్రధాన కమిషనర్‌తో పాటు ఇతర కమిషనర్లను కూడా నియమిస్తామని హైకోర్టుకు అప్పటి ప్రభుత్వం హామీ ఇచ్చిందని, ఇప్పటివరకూ అది మాటలకే పరిమితమైందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇన్ఫర్మేషన్ కమిషన్ లేని కారణంగా ప్రభుత్వ యంత్రాంగం అనేక దరఖాస్తులకు సమాధానాలు ఇవ్వడంలేదని, అప్పీల్ చేసుకోడానికి కమిషన్ లేదన్నదే ఇందుకు కారణమని ఆ లేఖలో పద్మనాభరెడ్డి ప్రస్తావించారు. ప్రభుత్వం సమాచారం ఇవ్వకపోతే కమిషన్‌ను ఆశ్రయించవచ్చన్న భరోసా దరఖాస్తుదారుల్లో లేకుండా పోయిందన్నారు. సోషల్ సర్వీస్, మేనేజ్‌మెంట్, జర్నలిజం, మీడియా, కార్యనిర్వహణ వ్యవస్థ, పరిపాలన తదితర రంగాల్లో అనుభవం ఉన్నవారిని ప్రధాన కమిషనర్, కమిషనర్లుగా నియమించాలని కోరారు. గత కమిషన్‌లోని ప్రధాన కమిషనర్ 2020 ఆగస్టు 24న పదవీ విరమణ చేయగా, మిగిలిన కమిషనర్లు గతేడాది ఫిబ్రవరి 24న రిటైర్ అయ్యారని పేర్కొన్నారు. అప్పటి నుంచీ కమిషన్ ఉనికిలోనే లేదన్నారు. దీంతో దాదాపు 15 వేల అప్పీళ్లు అక్కడ పెండింగ్‌లో ఉన్నాయని, ఇప్పటికైనా వెంటనే ఫంక్షనింగ్ జరిగేలా సత్వరం కమిషన్‌ను నియమించాలని ముఖ్యమంత్రికి రాసిన లేఖలో పద్మనాభరెడ్డి కోరారు.

# ఆర్టీఐ కమిషనర్లను నియమించండి

- సీఎం రేవంత్‌కు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, వెలుగు:** సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) చీఫ్ కమిషనర్, కమిషనర్లను నియమించాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రెసిడెంట్ పద్మనాభరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి శనివారం లేఖ రాశారు. గత ఏడాది ఫిబ్రవరిలో ఆర్టీఐ కమిషనర్లంతా రిటైర్ అయ్యారని, గత 18 నెలల నుంచి కమిషన్ పని చేయడం లేదని, దీంతో 15 వేల అప్పీళ్లు పెండింగ్ లో ఉన్నాయని లేఖలో ఆయన గుర్తుచేశారు. చీఫ్ కమిషనర్, కమిషనర్ల ఎంపికలో విశాలమైన విషయపరిజ్ఞానం, చట్టం, శాస్త్ర సాంకేతిక రంగాలు, సామాజిక సేవ, మేనేజ్‌మెంట్, జర్నలిజం, లా, పరిపాలనలో అనుభవమున్నవారిని నియమించాలని ఆర్టీఐ యాక్ట్ లో ఉందని, ఎంపికలో ఈ అంశాలను పరిగణలోకి తీసుకోవాలని పద్మనాభరెడ్డి కోరారు. ఆర్టీఐ ఖాళీగా ఉండటం వల్ల ప్రభుత్వ కార్యాలయల్లో ఆర్టీఐ కింద సమాచారం అడిగితే అధికారులు ఆ అప్లికేషన్లను పట్టించుకోవడం లేదని ఆయన గుర్తు చేశారు. సాధ్యమైనంత త్వరలో ఆర్టీఐ చీఫ్ కమిషనర్, కమిషనర్లను నియమించాలని ఆయన కోరారు.



వార్త

# ప్రధాన సమాచార కమిషనర్, కమిషనర్ల నియామకం తక్షణమే చేబట్టాలి

## ముఖ్యమంత్రికి ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రభుత్వ విభాగాల్లో జరుగుతున్న కార్యకలాపాల వివరాలు ప్రజలకు తెలిసేందుకు వెంటనే ప్రధాన సమాచార కమిషనర్, కమిషనర్ల నియామకం చేబట్టాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంస్థ కార్యదర్శి పద్మనాభ రెడ్డి శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. సమాచార హక్కు చట్టం 15 (1) ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం తప్పనిసరిగా ప్రధాన సమాచార కమిషనర్, కమిషనర్ల నియామం వెంటనే చేబట్టాల్సి ఉందని ఆయన తన లేఖలో తెలిపారు. రాష్ట్రంలో ప్రధాన కమిషనర్ 2020 ఆగస్టు నెలలో, ఐదుగురు కమిషనర్లు 2023 ఫిబ్రవరి నెలలో పదవీవిరమణ చేశారని ఆయన తెలిపారు. గత యేడాదిన్నరగా సమాచార కమిషన్ పని చేయడం లేదని, ఇది సరైన విధానం కాదని ఆయన వెల్లడించారు. ప్రజాస్వామ్య మనుగడకుగానూ సమాచార హక్కు చట్టం ప్రాముఖ్యత ఎంతగానో ఉందని ఆయన తెలిపారు. దీనిపై తమ సంస్థ 2023లో హైకోర్టులో పిల్ వేయగా దీనికి స్పందించిన అడ్వకేట్ జనరల్ వీటి భర్తీకి దరఖాస్తులు కోరామని వెల్లడించారని, అయితే ఇప్పటి వరకు ఎలాంటి భర్తీలు చేబట్టలేదని పద్మనాభరెడ్డి తెలిపారు. సమాచార కమిషన్ పనిచేయక పోవడం వల్ల 15వేల అప్పీళ్లు పెండింగ్‌లో ఉన్నాయని, ఇదే సమయంలో సమాచారం కోసం వచ్చే వారిని ఇక్కడి అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో సర్కారు వెంటనే స్పందించి ఖాళీగా ఉన్న ప్రధాన సమాచార కమిషనర్, కమిషనర్ల నియామం వెంటనే చేబట్టాలని సిఎం రేవంత్‌రెడ్డిని ఆయన కోరారు.

Date: 29/09/2024, Edition: Hyderabad Main(Hyderabad Main.), Page: 6
Source : https://epaper.vaartha.com/